నైట్రిక్ ఆమ్లం(HNO_3)

1. నత్రికామ్లం పసుపు రంగులో కన్పించడానికి కారణం?

జ. నైట్రోజన్ డయాక్సైడ్ కరిగి ఉండడం వల్ల

2. నత్రికామ్లం సాంద్రత?

జ. 1.54 గ్రా/మి.లీ

3. నత్రికామ్లం లోహాలతో చర్య పొందినప్పుడు ఏర్పడే పదార్థాలు ఆధారపడే అంశాలు?

జ. ఆమ్ల గాఢత, లోహ స్వభావం, ఉష్ణోగ్రత

4. సజల నత్రికామ్లం, జింక్‌తో చర్య పొంది జింక్‌నైట్రేట్‌తో పాటు ఏర్పరిచే పదార్థాలు ?

జ. N_2O(నైట్రస్ ఆక్సైడ్)

5. నత్రికామ్లం అనేది?

జ. బలమైన ఆక్సీకరణి

6. $C+4HNO_3 \rightarrow$ ఏర్పడే క్రియాజన్యాలు?

జ. $CO_2 + 4NO_2 + 2H_2O$

7. అయోడిక్ ఆమ్లం ఫార్ములా?

జ. HIO_3

8. కృత్రిమ సిల్కు అంటే?

జ. సెల్యులోజ్ నైట్రేట్

9. బంగారం, వెండి లోహాలను శుద్ధి చేయడంలో ఉపయోగించే ఆమ్లం?

జ. నత్రికామ్లం

10. ద్రవ రాజం అంటే(ఆక్వారీజియా)?

జ. 1:3 ఘనపరిమాణంలో గాఢ HNO_3, గాఢ HCl

11. HNO_3లో ఏ లోహం చర్య పొందితే హైడ్రోజన్ ఉత్పన్నమవుతుంది?

జ. Mg, Mn

12. $2P+10HNO_3 \rightarrow 2H_3PO_4+2H_2O + 10\ NO_2$ ఈ చర్యలో పాస్ఫరస్?

జ. ఆక్సీకరణ చెందుతుంది.

13. కాపర్‌పై గాఢ నత్రికామ్లం చర్యవల్ల ఏర్పడే నైట్రోజన్ ఆక్సైడ్?

జ. NO_2

14. నత్రికామ్లం, కార్బొనేట్‌లతో చర్యపొందితే విడుదలయ్యే వాయువు?

జ. CO_2(కార్బన్‌డైఆక్సైడ్)

15. డైనమైట్, నైట్రోగ్లిజరిన్ తయారీలో ఉపయోగించేది?

జ. నత్రికామ్లం.